మంగళవారం 3 జులై 2018 | ఈనాడు

P-24

# సాంకేతికాభివృద్ధితోనే పరిశ్రమలకు మనుగడ

వంగపహాడ్(భీమారం), న్యూస్‌టుడే: సాంకేతిక అభివృద్ధిపై ఆధారపడి పరిశ్రమలు నడుస్తున్నాయని కేయూ ఇంజినీరింగ్ కళాశాల ప్రొఫెసర్ టి.శ్రీనివాసులు అన్నారు. హసన్‌పర్తి మండలం భీమారం కిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ అధ్యాపకులకు సోమవారం ఇండక్షన్-రిఫ్రెషర్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కిట్స్ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్, రాజ్యసభ సభ్యుడు కెప్టెన్ లక్ష్మీకాంతరావు జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ప్రొఫెసర్ శ్రీనివాసులు మాట్లాడుతూ అధ్యాపకులు ఇంజినీరింగ్ విద్యార్థులకు ఉత్తమ బోధనను అందజేయాలన్నారు. నిట్ వరంగల్ ప్రొఫెసర్ డి.వి.ఎన్.సోమయాజులు మాట్లాడుతూ విద్యార్థులకు నూతన పరిశోధనలపై ఆసక్తిని పెంపొందించేలా అధ్యాపకులు కృషి చేయాలన్నారు. కిట్స్ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్, రాజ్యసభ సభ్యుడు కెప్టెన్ లక్ష్మీకాంతరావు మాట్లాడుతూ ప్రపంచాభివృద్ధికి ఇంజినీరింగ్ విషయ పరిజ్ఞానం మూలస్తంభమన్నారు. అధ్యాపకులు ఇష్టంతో కష్టపడి విద్యార్థుల సాంకేతిక భవిష్యత్తు పునాదులు వేయాలని సూచించారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ వై.మనోహర్, ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పి.వెంకటేశ్వర్‌రావు, సీఎస్ఈ విభాగాధిపతి ప్రొఫెసర్ పి.నిరంజన్‌రెడ్డి, ఎస్.కిరణ్‌కుమార్, డాక్టర్ డి.ప్రభాకరాచారి తదితరులు పాల్గొన్నారు.



జ్యోతి వెలిగించి సదస్సును ప్రారంభిస్తున్న కెప్టెన్ లక్ష్మీకాంతరావు

16 నమస్తే తెలంగాణ | మంగళవారం 03, జూలై 2018- వరంగల్ అర్బన్

# 'బిగ్ డేటా'కు ఉజ్వల భవిష్యత్

[illegible]



జ్యోతిప్రజ్వలన చేస్తున్న కెప్టెన్ లక్ష్మీకాంతరావు

[illegible]

సాక్షి మంగళవారం | జూలై | 3 | 2018



# విద్యార్థులకు సాంకేతిక ఫలాలు అందించాలి

• ప్రొఫెసర్ శ్రీనివాసులు

హసన్‌పర్తి: విద్యార్థులకు నాణ్యమైన సాంకేతిక ఫలాలు అందించాలని కేయూ ఇంజనీరింగ్ కళాశాల డీన్ ప్రొఫెసర్ శ్రీనివాసులు అన్నారు. కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో కంప్యూటర్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో 'బిగ్ డేటా అనలిటిక్స్ యుజింగ్ ఆర్-టూల్స్'అనే అంశంపై సదస్సు జరిగింది. ఈ సదస్సుకు ప్రొఫెసర్ శ్రీనివాసులు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. బిగ్ డేటా, మిషన్ లెర్నింగ్, డీప్ లెర్నింగ్, ఐవోటీ, ఆర్టిఫిషియల్ ఇంటలీజెన్స్ అంశాల గురించి వివరించారు. సాంకేతిక అధ్యాపకులుపై అంశాలపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎన్ఐటీ ప్రొఫెసర్ ఎల్.ఎన్. సోమయాజులు మాట్లాడారు. ఎలాంటి సదస్సులు విద్యార్థులకు ఎంతగానో దోహదపడుతాయన్నారు. కిట్స్ కర్రిక్యులమ్‌లో నూతన సాంకేతిక అంశాలను పొందపరిచినందుకు కళాశాల యజమాన్యాన్ని అభినందించారు. రాజ్యసభ సభ్యుడు, కిట్స్‌కళాశాల సెక్రటరీ కెప్టెన్ లక్ష్మీకాంతరావు మాట్లాడారు. ప్రపంచ అభివృద్ధికి ఇంజనీరింగ్ విషయ పరిజ్ఞానం మూలస్తంభమని పేర్కొన్నారు. తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ వై. మనోహర్, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వెంకటేశ్వర్ రావు, కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగాధిపతి ప్రొఫెసర్ నిరంజన్‌రెడ్డి, ప్రొఫెసర్ ఎన్.కిరణ్‌తో పాటు వివిధ కళాశాలలకు చెందిన అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న అతిథులు

DECCAN CHRONICLE

City

PAGE 3

TUESDAY 3 | JULY 2018 | KARIMNAGAR

# 'BIG DATA ANALYTICS' COURSE STARTS IN KITSW

DC CORRESPONDENT
WARANGAL, JULY 2

The Department of Computer Science and Engineering, Kakatiya Institute of Technology and Science, Warangal (KITS-W), is organising a one-week AICTE & ISTE, New Delhi sponsored induction-refresher course on 'Big data analytics using R-Tools' from July 2 to July 7, according to Dr Y. Manohar, director of the institution.

Dean, faculty of engineering, Kakatiya University, Warangal Prof. T. Srinivasulu, Prof. DVLN Somayajulu, MP and KITSW secretary and correspondent Captain V. Lakshmikantha Rao, Coordinator and HOD CSE Prof. P. Niranjan Reddy and the organising team were present.